ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 10.08.2024 సమయం 18-10 గంటలు

ముఖ్యాంశాలు

1. విద్యా సంస్థల్లో ప్రవేశాలు , ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ , ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని సుప్రీంకోర్టు ఈరోజు కీలక తీర్పునిచ్చింది.

2. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఉప వర్గీకరణను అమలు చేస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అని రేవంత్ రెడ్డి సభలో ప్రకటించారు.

3. రాష్ట్ర అసెంబ్లీ "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ తెలంగాణ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య బిల్లు 2024ను ఈరోజు ఆమోదించింది.

4. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆ పార్టీ అసెంబ్లీలో ఈరోజు వరుసగా రెండో రోజు నిరసన కొనసాగించింది.

**SC/ST QUOTA:**

విద్యా సంస్థల్లో ప్రవేశాలు , ప్రభుత్వ ఉద్యోగాల్లో ఎస్సీ , ఎస్టీలకు కేటాయించిన రిజర్వేషన్లను ఉపవర్గీకరణ చేసే అధికారం ఆయా రాష్ట్ర ప్రభుత్వాలకు ఉంటుందని అత్యున్నత న్యాయస్థానం ఈరోజు తీర్పునిచింది. ఈ మేరకు 2004లో ఐదుగురు సభ్యులు ఇచ్చిన తీర్పును తాజాగా విస్తృత ధర్మాసనం తోసిపుచ్చింది. 6:1 మెజారిటీతో భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డి.వై. చంద్రచూడ్ నేతృత్వంలోని ఏడుగురు సభ్యుల రాజ్యాంగ ధర్మాసనం ఈ తీర్పు వెలువరించింది.

తాజా తీర్పును అనుసరించి ప్రభుత్వాలు దీనిపై తదుపరి మార్గదర్శకాలు రూపొందించుకోవాలని సూచించింది. వ్యవస్థాగతంగా ఎదుర్కొంటున్న వివక్ష కారణంగా ఎస్సీ , ఎస్టీ వర్గాల వారు పైకి రాలేకపోతున్నందున ఒక కులంలో ఉపవర్గాలు చేసేందుకు రాజ్యాంగంలోని 14వ అధికరణ అనుమతి కల్పిస్తుందని సుప్రీంకోర్టు ధర్మాసనం స్పష్టం చేసింది. ధర్మాసనంలో ఆరుగురు న్యాయమూర్తులు దీనికి మద్దతు తెలుపగా.. జస్టిస్ బేలా త్రివేది మాత్రం ఉప వర్గీకరణ సాధ్యం కాదంటూ వ్యతిరేకించారు.

NSD

**SC:**

షెడ్యూల్డ్ కులాలు , షెడ్యూల్డ్ తెగల్లో ఉప వర్గీకరణలు చేయడానికి రాష్ట్రాలకు అధికారం ఇవ్వడంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వాగతించారు. ఉప వర్గీకరణల కోసం అత్యున్నత న్యాయస్థానంలో గట్టిగా వాదించింది రాష్ట్ర ప్రభుత్వమేనని రేవంత్ రెడ్డి శాసనసభలో చెప్పారు. సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనానికి ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఉప వర్గీకరణను అమలు చేస్తున్న తొలి రాష్ట్రం తెలంగాణ అని రేవంత్ రెడ్డి ప్రకటించారు. ప్రస్తుతం అమలులో ఉన్న ఉద్యోగాల నోటిఫికేషన్‌లలో కూడా ఉప వర్గీకరణను అమలు చేసేందుకు అవసరమైతే తమ ప్రభుత్వం ఆర్డినెన్స్ ను తీసుకువస్తుందని కూడా రేవంత్ రెడ్డి చెప్పారు.

**PN**

**SC-BRS:**

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును భారత రాష్ట్ర సమితి స్వాగతించింది. ఇది మాదిగ సంఘం సుదీర్ఘ పోరాటానికి విజయం అని పేర్కొంది. బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావు మాట్లాడుతూ .... బిఆర్ఎస్ మొదటి నుంచి ఎస్సీ వర్గీకరణకు మద్దతిస్తోందని, మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావు ఢిల్లీకి వెళ్లి , స్వయంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీని కలిసి , ఎస్సీ వర్గీకరణ చేయాలని కోరారని ఒక ప్రకటనలో రామారావు గుర్తు చేశారు.

**PN**

**SKILL UNIVERSITY:**

రాష్ట్ర అసెంబ్లీ ఈరోజు "యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్శిటీ తెలంగాణ ప్రభుత్వ, ప్రైవేట్ భాగస్వామ్య బిల్లు 2024ను ఆమోదించింది. ఈ బిల్లు 17 అంశాల్లో నైపుణ్యాలను అందించడానికి స్కిల్ యూనివర్శిటి ఏర్పాటు చేయడమే లక్ష్యంగా పెట్టుకుంది . దీని ద్వారా విద్యార్థులకు ఈ కోర్సులో పోటీతత్వం లభిస్తుంది. వర్సిటీ బిల్లుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... నైపుణ్యాల లేమి కారణంగా నిరుద్యోగం పెరుగుతోందని , ప్రపంచ ప్రగతికి అనుగుణంగా విధానాలు మార్చుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు . నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు కల్పిస్తామని , ప్రస్తుత విద్యా సంవత్సరంలో 2 వేల మంది విద్యార్థులకు - ఫీజు రీయింబర్స్ మెంట్, రిజర్వేషన్ విధానం అమలు చేస్తామని చెప్పారు. భవిష్యత్తులో జిల్లాల్లో , ముఖ్యంగా గ్రామీణ యువతకు కళాశాలలను స్థాపించి శిక్షణ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోందని తెలిపారు.

MSL

**PMS:**

వినియోగదారుల వ్యవహారాల శాఖ ధరల పర్యవేక్షణలో - 16 అదనపు వస్తువుల ను చేర్చారు. కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు , ఆహారం, ప్రజాపంపిణీ శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఈరోజు ప్రైస్ మానిటరింగ్ సిస్టమ్- PMS మొబైల్ యాప్ వెర్షన్ 4.0ని ప్రారంభిస్తూ ఈ విషయాన్ని తెలిపారు. 22 వస్తువుల రోజువారీ ధరలను తమ శాఖ పర్యవేక్షిస్తోంద ని, ఈరోజు చేర్చిన అదనపు వస్తువులతో సహా మొత్తం 38 వస్తువులను పర్యవేక్షిస్తారని చెప్పారు . ఈ చర్య వల్ల వినియోగదారులకు అవసరమైన వస్తువుల ను అందుబాటు ధరల్లో లభించేలా ప్రభుత్వం కృషి చేయడానికి వీలవుతుంది.

**NSD**

**MESUEM:**

కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ ఈరోజు న్యూఢిల్లీలోని భారత్ మండపంలో 'రాబోయే యుగ యుగేన్ భారత్ మ్యూజియం 'పై స్టేట్ మ్యూజియం సదస్సును

ప్రారంభించారు. మూడు రోజుల పాటు జరిగే ఈ సదస్సులో వివిధ అంశాలపై చర్చలు జరపడం, ప్రపంచ స్థాయి మ్యూజియంగా అభివృద్ధి చేయడానికి సంబంధిత విభాగాల అభిప్రాయాలు, సూచనలు తెలుసుకోవడం ప్రధాన లక్ష్యంగా కలిగి వుంది. ఈనాటి ప్రారంభ సమావేశంలో మాట్లాడుతూ షెకావత్ ... భారతదేశ సామర్థ్యం పెరుగుతుండడంతో ప్రపంచ దేశాలు భారత్ వైపు మొగ్గు చూపు తున్నాయని, ప్రపంచ వ్యాప్తంగా ఉన్న ప్రజలు ఈనాడు భారతదేశాన్ని అన్వేషించాలని, అర్థం చేసుకోవాలని కోరుకుంటున్నారని చెప్పారు.

NSD

**BREAST FEEDING WEEK DISTS:**

ఈరోజు నుంచి ఈనెల 7వ తేదీ వరకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు జరుపుకుంటున్నారు. తెలంగాణలోని వివిధ జిల్లాల్లో ఈ వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ తల్లిపాల వారోత్సవాల పోస్టర్ ను కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆవిష్కరించారు. జిల్లాలోని ప్రభుత్వ , ప్రైవేటు ఆసుపత్రిలో ప్రసవించే తల్లులకు తల్లిపాల ప్రాముఖ్యత వివరించాలని కలెక్టర్ కోరారు./రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా - శిశువుకు తల్లి పాలే శ్రీరామ రక్ష అని , తల్లి పాల విశిష్టతను వారోత్సవాల కార్యక్రమాల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని అధికారులను ఆదేశించారు./పెద్దపల్లి జిల్లా, పెద్దపల్లి మండలం, హనుమంతుని పేట గ్రామంలో మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో తల్లిపాల వల్ల కలిగే లాభాలు పోషక విలువలు , వాటి ప్రాధాన్యత గురించి జిల్లా మహిళ సాధికారిత కేంద్రం మిషన్ కోఆర్డినేటర్ అరుణ వివరించారు./వరంగల్ జిల్లాలో ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం తల్లిపాల వారోత్సవాలలోని ప్రతి కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని కలెక్టర్ డాక్టర్ సత్య శారదా సూచించారు. /తల్లిపాలు బిడ్డకు శ్రేయస్కరం , ప్రతీ తల్లి తమ బిడ్డకు పాలం దించేలా అధికారులు అవగాహన కల్పించాలని మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆదేశించారు. తల్లిపాల ప్రాముఖ్యాన్ని అంగన్ వాడీ సిబ్బంది , వైద్య సిబ్బంది ప్రజలకు

తెలియజేయాలని, ఉన్నతాధికారుల సలహాలు , సూచనలు పాటించి సిబ్బంది ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

పిటిసి, కొత్తగూడెం, సిరిసిల్ల, పెద్దపల్లి, వరంగల్, మహబూబాబాద్

**నాగర్‌కర్నూల్:**

నాగర్‌కర్నూల్ జిల్లాలోని కొల్లాపూర్ మండలం , సింగోటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఈరోజు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులు , ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లను పరిశీలించారు.

PTC/NKL

**BRS:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి బిఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఆ పార్టీ అసెంబ్లీలో ఈరోజు వరుసగా రెండో రోజు నిరసన కొనసాగించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణలు చెప్పాలని BRS సభ్యులు డిమాండ్ చేయడంతో ఈరోజు అసెంబ్లీలో గందరగోళ పరిస్థితులు నెలకొన్నాయి. సభ ప్రారంభమైనప్పటి నుంచి బీఆర్ఎస్ సభ్యులు నల్లబ్యాడ్జీలు ధరించి ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సభ నుంచి బయటకు వెళ్లే ముందు కొన్ని గంటల పాటు తమ తమ సీట్ల వద్ద నిల్చొని నిరసన తెలిపారు. అనంతరం అసెంబ్లీలోని ముఖ్యమంత్రి ఛాంబర్ ఎదుట ఎమ్మెల్యేలు ధర్నా చేయడంతో మార్షల్స్ వారిని అక్కడి నుంచిపంపించి వేశారు.

**ADD BRS:**

ఇతర ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమంత్రి ఛాంబర్ ఎదుట నిరసన తెలపడంతో వారిని ప్రాంగణం నుండి వెలుపలికి పంపించారు. బిఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారక రామారావుతో సహా ఆ పార్టీ శాసనసభ్యులను అసెంబ్లీ ఆవరణం నుంచి మార్షల్స్ పంపించి వేశారు . అనంతరం నిరసన తెలుపుతున్న ఎమ్మెల్యేలను పోలీసు వాహనాల్లోకి ఎక్కించి బీఆర్ఎస్

ప్రధాన కార్యాలయం తెలంగాణ భవన్ కు తరలించారు . ముఖ్యమంత్రి క్షమాపణ చెప్పే వరకు తమ నిరసన కొనసాగుతుందని తారక రామారావు చెప్పారు.

**MSM**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 1st August , 2024**

**SDP : HR** **PAGE NO: 01**

**SC:** Chief Minister Revanth Reddy today welcomed the Supreme Court ruling on empowering States to make sub-classifications of Scheduled Castes and Scheduled Tribes for providing quotas inside reserved category to uplift the more underprivileged castes. Reddy told the Assembly that it was the State government that strongly argued in the Apex Court for the sub-classifications. He thanked the constitution Bench of the Supreme Court of India. Chief Minister announced on the floor that Telangana would be the first State to implement the sub-classification. He further said his government, if necessary, will bring an ordinance to implement sub-classification in the ongoing job notifications also. PN 9

**SKILL UNIVERSITY:**The State Assembly today passed the "Young India Skills University Telangana (Public-Private Partnership) Bill 2024. The Bill is aimed at establishing A Skills university to impart skills in 17 subjects which can ensure students employment on competition of the course at the University. Speaking on the Bill, Chief Minister Revanth Reddy said unemployment has been increasing due to lack of skills and stressed the need for changes in the policies in tune with advancement of the world. He said the Government has drawn inspiration from Mahatma Gandhi's Young India magazine and unemployed youth will be provided jobs. He also said the SC, ST, BC students will be provided fee reimbursement and reservation policy will be implemented. Legislature affairs minister Sridhar Babu said 2000 students will be given admission in six courses during the current academic year. He also said Government is planning to establish colleges and provide training to especially to Rural youth in the districts in the future. MSL 13

**BRS:** The Assembly witnessed chaos and noisy scenes today with Bharat Rashtra Samithi (BRS) members demanding Chief Minister A Revanth Reddy to tender an unconditional apology for his remarks against the BRS women MLAs in the House yesterday.Since the commencement of the proceedings, the BRS members sporting black badges, raised slogans against Chief Minister. They remained standing in protest at their respective seats for nearly three hours before leaving the House. Later, as the MLAs were protesting in front of Chief Minister's chambers in Assembly, they were removed from the spot by marshals. DESK 8